క్లుప్తంగా

కొనసాగుతున్న వివేకానంద భక్తి సమ్మేళనం



ప్రసంగిస్తున్న స్వామీజీలు

నిడదవోలు: వివేకానందుని సూక్తులు యువతకు స్ఫూర్తి అని, భారతదేశ ఖ్యాతిని, మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి వివేకానందుడని పలువురు స్వామీజీలు కొనియాడారు. మధ్యాంధ్ర శ్రీరామకృష్ణ- వివేకానంద భావ ప్రచార పరిషత్ ఐదో భక్తి సమ్మేళనం సభ రెండో రోజు శనివారం కూడా నిర్వహించారు. రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. కార్యక్రమంలో స్వామీజీలు అక్షరాత్మానందాజీ, సుకృతానందాజీ, అనుపనందాజీ, బోధమయానందాజీ, వినిశ్చిలానందాజీ, స్వసంవేద్యానందాజీ, శతికంఘానంద మహరాజ్, పరిజ్ఞేయానంద మహరాజ్, సేవ్యానంద మహరాజీలు ప్రసంగించారు. రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు ఎన రాంబాబు, కార్యదర్శి పి. సాగరం, స్వామీజీలు, మాతాజీలు, రామకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుగర్ పరీక్షలు



కొవ్వూరులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుగర్ పరీక్షలు

కొవ్వూరు: లయన్స్ క్లబ్ కొవ్వూరు శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో మధుమేహ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పట్టణంలోని మదర్‌థెరిసా వీధి బాలల సంరక్షణ హోమ్‌లోని చిన్నారులకు మధ్యాహ్నం ఉచిత భోజన వసతి కల్పించారు.లయన్స్ క్లబ్ మెంబర్ షిప్ కమిటీ చైర్మన్ పెనుమాక జయరాజు పుట్టిన రోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించామని క్లబ్ అధ్యక్షుడు మద్దిపాటి వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. సభ్యులు కంఠమణి రామకిషోర్, ఎండీ హుస్సేన్, యనమదల సుబ్రహ్మణ్యం, పాలెంపాటి చినబాబు చౌదరి, కలగర వెంకట్రావు, నాళం వీర వెంకట శ్రీనివాస్, మన్యం బులిబాబు, జిల్లా రిటైర్డు జడ్జి కండెల్లి భీష్మ గాంగేయుడు, మట్టే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐ వెంకటేష్‌కు ఉద్యోగ విరమణ వీడ్కోలు



ఉద్యోగ విరమణ చేసిన ఆర్ఐ వెంకటేష్ దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ దుర్గారావు

దేవరపల్లి: రెవెన్యూ శాఖలో దాదాపు 32 ఏళ్ల పాటు విధులు నిర్వహించి, ఇటీవలే ఉద్యోగ విరమణ పొందిన మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దొడ్డి వెంకటేష్, ప్రభావతి దంపతులను రెవెన్యూ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, బంధువులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. స్థానిక కరుటూరి ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు వెంకటేష్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, క్వారీ యజమానుల సంఘం నాయకులు పెన్మత్స సూర్యనారాయణరాజు, కొర్లపాటి సుబ్రహ్మణ్యం, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఉద్యోగులు వెంకటేష్, ప్రభావతి దంపతులను ఘనంగా సన్మానించారు.

ఉచిత న్యాయ సేవల కోసమే లోక్ అదాలత్

కొవ్వూరు: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి మాట్లాడుతూ అందరికి సమన్యాయం అందించాలన్న ఉద్దేశంతో 1987లో ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పడినదే లోక్ అదాలత్ అన్నారు. ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం గురించి వివరించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాగంటి చలపతిరావు, న్యాయవాది వీవీలక్ష్మి, మెప్మా సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధి సాయం

కొవ్వూరు: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని పశివేదలకు చెందిన పి.మౌనిక వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.3 లక్షల సాయం అందింది. ఈ మేరకు ఎల్ఓసీ లెటర్‌ను శనివారం టీడీపీ నేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త పెండ్యాల అచ్చిబాబు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా మౌనికకు అందజేశారు. టీడీపీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి పాల్గొన్నారు.

పేరుకుపోతున్న పన్ను బకాయిలు

- ఎనిమిది మంది భవన యజమానులపై కోర్టులో కేసులు
- వారు నుంచి బకాయిలు రూ.66 లక్షలు
- ప్రభుత్వ భవనాల నుంచి రూ.97 లక్షలు
- స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న నిడదవోలు మున్సిపాలిటీ



నిడదవోలు మున్సిపల్ కార్యాలయం



మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

నిడదవోలు: మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆస్తి, నీటి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు కొండల్లా పేరుకుపోతున్నాయి. మున్సిపాలిటీల మనుగడ ప్రధానంగా పన్నులపైనే ఆధారపడి ఉంది. పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత పురపాలక సంఘానికి ఉంది. పన్నుల రూపంలో వచ్చే మున్సిపల్ సాధారణ నిధులతో అభివృద్ధి పనులు చేపడతారు. ఆస్తి, ఖాళీ స్థలాలు, మంచినీటి పన్నులు, మున్సిపల్ షాపులు, మార్కెట్ పాటల ద్వారా ఆశీలు వసూళ్లు, ప్రకటనలు, వ్యాపారుల ట్రేడ్ లైసెన్స్‌ల పన్నుల రూపంలో మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుంది. ఇలా సమకూరిన మున్సిపల్ సాధారణ నిధులతో పారిశుధ్య ఔట్‌సోర్సింగ్ కార్మికులు, మున్సిపల్ ఆఫీసులో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లిస్తారు. రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణం, వీధి దీపాల నిర్వహణ, మంచినీటి సరఫరా సంబంధించిన కరెంట్ బిల్లులు, పైపులైన్ల మరమ్మతులకు ఖర్చుచేస్తారు. అలాగే మున్సిపల్ ఆఫీసుతో పాటు సచివాలయాల అద్దెలు, కరెంట్ బిల్లుల చెల్లింపులు, నిర్వహణ, సభలు సమావేశాల నిర్వహణ ఖర్చులకు కూడా మున్సిపల్ సాధారణ నిధుల నుంచే ఖర్చు చేస్తారు.

మందకొడిగా వసూళ్లు

కరోనా సమయం నుంచి పట్టణంలో వ్యాపారాలు లేక మున్సిపాలిటీకి ఆదాయం తగ్గుతూ వస్తోంది. దీనికి తోడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడంతో ప్రజల వద్ద సొమ్ములు కనిపించడం లేదు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల కుటుంబాలకు కనీసం రూ.రెండు లక్షల నుంచి రూ.ఐదు లక్షల వరకూ చేయూత అందింది. అప్పట్లో వారు కూడా సకాలంలో పన్నులు చెల్లించారు. ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వాదేశం మేరకు మున్సిపల్ అధికారులు పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇంటి, కుళాయి పన్నుల మొండి బకాయిదారులపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు. బకాయిదారుల మంచినీటి కుళాయి కనెక్షన్లు తొలగిస్తున్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి



పట్టణ ప్రజలు మున్సిపాలిటీ ఇంటి, కుళాయి, ఖాళీ స్థలాల పన్నులను సకాలంలో చెల్లించాలి. పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని పట్టణాభివృద్ధికి ఖర్చు చేస్తాం. పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పాటు పురపాల సంఘానికి వచ్చే ఆదాయంతో పట్టణంలో రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణాలతో పాటు అత్యవసర పనులను చేపడుతున్నాం. వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్సు ఫీజులను వెంటనే చెల్లించాలి. మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం.

టి. కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్, నిడదవోలు

ప్రభుత్వాఫీసు భవనాల నుంచి పెండింగ్

పట్టణంలోని ప్రభుత్వ భవనాలతో పాటు ప్రైవేటు వ్యక్తుల భవనాల ఇంటి పన్ను బకాయిలు కొన్నేళ్లుగా పేరుకుపోయాయి. కొన్ని ప్రభుత్వ సంస్థల కార్యాలయ భవనాలకు అద్దెలు చెల్లించడం లేదు. ఇంటి పన్ను చెల్లించాలని ప్రభుత్వ కార్యాలయాలకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నా వారు పట్టించుకోవడం లేదు. నిడదవోలు మున్సిపాలిటీ పరిధిలోని 45 ప్రభుత్వ భవనాల నుంచి ఇప్పటి వరకు రూ.97 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయి. అలాగే పట్టణంలోని 8 మంది యజమానులు తమ భవనాలకు 2014- 15 ఆర్థిక సంవత్సరం నుంచి ఆస్తి పన్ను చెల్లించడం లేదు. ఈ తరహా బకాయిలు రూ.66 లక్షలు ఉన్నాయి. వారిపై మున్సిపల్ అధికారులు కోర్టు కేసులు కూడా దాఖలు చేశారు. కొన్ని భవనాల వివాదాలను కోర్టులు పరిష్కరించాయి. ఈ క్రమంలో ఆ భవనాలకు త్వరలో బహిరంగ వేలం వేసేందుకు మున్సిపల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పట్టణంలోని సబ్ ట్రెజరీ, ఆర్టీసీ కాంప్లెక్స్, అగ్నిమాపక కార్యాలయ భవనాలకు మాత్రం క్రమం తప్పకుండా ఆస్తి పన్ను చెల్లిస్తున్నారు. ఈ ఏడాది ఈ మూడు కార్యాలయ భవనాల ద్వారా రూ. 4 లక్షల ఆదాయం మున్సిపాలిటీకి సమకూరింది. అలాగే బీఎస్ఎన్ఎల్ కోయాక్సిల్ కార్యాలయం నుంచి రూ.47 వేల ఇంటి పన్ను వసూలు చేశారు.

2022-23 సంవత్సరంలో..

నిడదవోలు మున్సిపాలిటీలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.6.67 కోట్ల మేర ఇంటి పన్నులు వసూలు చేయాలనేది లక్ష్యం. కాగా రూ.3.39 కోట్లు మాత్రమే వసూలు చేశారు. మరో రూ.3.27 కోట్లు వసూలు కావాల్సి ఉంది. అలాగే ఖాళీ స్థలాల పన్నుల రూపంలో రూ.3.62 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా కేవలం రూ.60 లక్షలు మాత్రమే వసూలైంది. మరో రూ. 3.02 కోట్లు వసూలు కావలసి ఉంది. మంచినీటి పన్నులు 1.69 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా రూ.60.47 లక్షలు మాత్రమే వసూలు చేశారు. మరో రూ.1.09 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో..

నిడదవోలు మున్సిపాలిటీలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇంటి పన్నుల ద్వారా రూ.6.96 కోట్లు వసూలు చేయాలనేది లక్ష్యం కాగా ఇప్పటి వరకూ రూ.2.06 కోట్లు వసూలు చేశారు. మరో రూ. 4.09 కోట్లు వసూలు కావాల్సి ఉంది. ఖాళీ స్థలాల పన్నుల రూపంలో రూ. 3.72 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకూ రూ.33.91 లక్షలు మాత్రమే వసూలైంది. ఇంకా రూ.1.24 కోట్లు రావలసి ఉంది. మంచినీటి పన్నులు 1.68 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా రూ.43.78 లక్షలు వసూలైంది. రూ.1.24 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి.

నడుపల్లిలో కోళ్లఫారాలకు అనుమతి ఎవరిచ్చారు?

సిబ్బందిని ప్రశ్నించిన కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత



నడుపల్లిలో కోళ్ల రైతులు, ఫిర్యాదీలతో మాట్లాడుతున్న ఆర్డీవో రాణి సుస్మిత

పెరవలి: మండలంలోని నడుపల్లి గ్రామంలో జనావాసాల మధ్య కోళ్ల ఫారాల ఏర్పాటుకు అనుమతులు ఎవరిచ్చారని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ప్రశ్నించారు. ఆ వివరాలను తన దృష్టికి తీసుకు రావాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. ఈ గ్రామంలో జనావాసాల మధ్య నిర్వహిస్తున్న కోళ్లఫారాల నుంచి వెలువడుతున్న వ్యర్థాల వల్ల తాము అనారోగ్యానికి గురవుతున్నామంటూ పరిసర నివాసితులు జిల్లా అధికారులకు గతంలోనే ఫిర్యాదు చేశారు. దీనిపై రెవెన్యూ, పంచాయతీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఇప్పటికే పలుమార్లు ఇక్కడకు వచ్చి క్షేత్రస్థాయి విచారణ కూడా జరిపారు. ఇందులో భాగంగా కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ఆధ్వర్యంలో ఆ మూడు శాఖల అధికారులు శనివారం ఆ గ్రామానికి మరోసారి వచ్చి విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఇక్కడి నివాసితులు మాట్లాడుతూ పలుమార్లు అధికారులు వచ్చి పరిశీలించి వెళ్లినా, దుర్గంధం మాత్రం తొలగిపోలేదన్నారు. కోళ్ల ఫారాల నుంచి వచ్చే వ్యర్థాలు, తీవ్ర దుర్గంధం వల్ల తాము అనారోగ్యం పాలవుతున్నామని, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఆర్డీవో రాణి సుస్మిత ఫిర్యాదుదారులు, కోళ్లఫారాల యజమానులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నారు. అనంతరం కోళ్లఫారాలను పరిశీలించారు. అనంతరం ఈ కోళ్ల ఫారాలకు ఏవిధంగా అనుమతులు ఇచ్చారో తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. తహసీల్దార్ డి.అచ్యుతకుమారి, ఆర్ఐ పావని, స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశా గోవిందా..



విశేష అలంకరణలో స్వామి, అమ్మవార్లు

పెరవలి: కార్తిక శనివారం కావడంతో అన్నవరప్పాడు గ్రామంలో కొలువైన వేంకటేశ్వరస్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునే పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చి కోనేరులో కార్తిక దీపాలు వదిలారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు రావడంతో స్వామివారి దర్శనానికి గంట సమయం పట్టింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వందలాది మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించారు. దాతల ఆర్థిక సహకారంతో సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్నసమారాధన చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ముగిసిన వాలీబాల్ జిల్లా జట్ల శిక్షణ శిబిరం



కొవ్వూరులో శిక్షణ పూర్తి చేసుకున్న జిల్లా బాలబాలికల వాలీబాల్ జట్లు

కొవ్వూరు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-14 బాలబాలికల వాలీబాల్ జట్లకు ఐదు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో అల్లూరి వెంకటేశ్వరరావు వాలీబాల్ మైదానంలో ఈనెల 4 నుంచి ఎనిమిదో తేదీ వరకూ బాలబాలికలకు వాలీబాల్‌లో శిక్షణ ఇచ్చారు. అవంతీ సంస్థల అధినేత అల్లూరి ఇంద్రకుమార్ క్రీడాకారులకు అవసరమైన భోజనం సమకూర్చగా, కొడాలి రాజేంద్రప్రసాద్ వసతి సదుపాయం కల్పించారని శిక్షణ శిబిరం ఇన్‌చార్జ్ కొయ్యల ప్రసాద్ తెలిపారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అందించిన క్రీడా దుస్తులను జట్టు సభ్యులకు అందజేసినట్టు ప్రసాద్ తెలిపారు. శనివారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకూ విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఈ క్రీడాకారులు ఆడనున్నట్టు తెలిపారు. సింగంశెట్టి వీవీఎస్ మూర్తి(సీఐ,విజయవాడసిటీ), వి.విజయ్‌కుమార్,కె.రామ్‌కుమార్,పి.సత్యనారాయణ, ఆర్.సురేష్,పి.గంగాధర్. వీరమాచినేని గోపాలకృష్ణ,ఎస్‌కే మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ల నమోదు



అనంతపల్లిలో బీఎల్ఓలకు సూచనలు చేస్తున్న తహసీల్దారు కృష్ణారావు

నల్లజర్ల: ప్రత్యేక ఓటరు నమోదు, ఓటు సవరణల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ కృష్ణారావు సూచించారు. శనివారం అనంతపల్లిలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. బీఎల్ఓలకు ఆయన పలు సూచనలు చేశారు.స్పెషల్ సమ్మరీ రివిజన్-2025లో భాగంగా ప్రత్యేక ఓటరు నమోదు చేపట్టాలన్నారు. శని, ఆదివారాలతో పాటు ఈ నెల 23,24 తేదీల్లో కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అన్ని గ్రామాలలోనూ బీఎల్వోలు ఓటర్లకు అందుబాటులో ఉండాలన్నారు. ఎలాంటి తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలన్నారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. వీఆర్వోలు కిరణ్, రామసీత, బీఎల్వోలు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

నిడదవోలు: లయన్స్ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక హోలీ క్రాస్ ఆసుపత్రిలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. లయన్ రంగా వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జె. వెంకటేశ్వరరావు, కోశాధికారి బండి రాంగోపాల్, డాక్టర్ దనియా, సీనా, అమరపండు, ఎన్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఇంజినీర్స్ అసిస్టెంట్స్ అసోసియేషన్ ఎన్నిక

కొవ్వూరు: గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ ఆఫ్ అసోయేషన్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని శనివారం కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పి.సుధీర్‌కుమార్, అసోసియేటెట్ అధ్యక్షుడిగా బి.దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా భాను సాయిప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ఎ.సతీష్‌లతో పాటు రాష్ట్ర కార్యదర్శిగా డి.మోహన్‌కృష్ణలను ఎన్నుకున్నారు. డిప్లమో ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధి కంఠమణి వెంకటేశ్వరరావు సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు.12 మండలాల నుంచి ప్రతినిధులు ఈ ఎన్నిక ప్రక్రియకు హాజరయ్యారు.

22న ఏలూరులో మాదిగల ఆత్మగౌరవ సభ

నల్లజర్ల: ఈ నెల 22న ఏలూరులో మాదిగల ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్టు మాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చౌడుపల్లి విజయ మాదిగ తెలిపారు. ఈ సభకు జన సేకరణ నిమిత్తం శనివారం గోపాలపురం నియోజకవర్గంలో పర్యటిస్తూ నల్లజర్లలో విలేకరులతో ఆమె మాట్లాడారు. మాదిగల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని నిరుద్యోగ యువత,మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని విజయ మాదిగ కోరారు. సుప్రీం కోర్ట తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహించాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. వర్గీకరణ ప్రక్రియ వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆమెతో పాటు రాష్ట్ర నాయకురాలు సొంగ నక్షత్రం, జిల్లా నాయకురాలు చొటుపల్లి అరుణ, మండల నాయకులు చిడిపి గోపి, మర్లపూడి ఏసుదాసు, మోదుగ సుబ్బారావు, గేర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెరచుకోని ఇసుక ర్యాంపులు

- తాళ్లపూడి మండలంలో విచిత్ర పరిస్థితి
- ఇసుక లభించక నిర్మాణదారుల అవస్థలు



వేగేశ్వరపురంలో ఇంకా ప్రారంభం కాని ఓపెన్ ఇసుక ర్యాంపు

తాళ్లపూడి: ప్రభుత్వం ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తోందంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప మండలంలో నేటికీ ఇసుక ర్యాంపులు తెరుచుకోలేదు. ఇసుక లభించక నిర్మాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా నేటికీ ఇసుక ర్యాంపులు తెరుచుకోలేదు. పరిసర మండలాల్లో ఇసుక ర్యాంపులు నడుస్తున్నా తాళ్లపూడి మండలంలో మాత్రం ర్యాంపులను తెరవ లేదు. దాంతో పడవ కార్మికులు, లారీల యజమానులు, డ్రైవర్లకు ఉపాధి లేకుండా పోయింది. మండలంలోని ఇసుక ర్యాంపులను తెరవాలని ఇటీవల పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. అయినప్పటికీ అధికారుల చర్యలు చేపట్టలేదు. బల్లిపాడు వద్ద వేగేశ్వరపురం ఓపెన్ ఇసుక ర్యాంపు ఉంది. అలాగే వేగేశ్వరపురం, తాళ్లపూడి, ప్రక్కిలంక, తాడిపూడిలలో పడవలతో నడిచే ర్యాంపులున్నాయి. ర్యాంపులు ప్రారంభించాలని మండల వాసులు కోరుతున్నారు. ర్యాంపుల నిర్వహణ విషయంలో అధికార పార్టీ నాయకుల మధ్య పోటీ నెలకొందని సమాచారం. ఓపెన్ రీచ్‌లకు టెండర్లు కూడా పిలిచారు. వేగేశ్వరపురం, చిడిపి ర్యాంపులు తక్కువ ధరకు కోట్ చేసినట్టు చెబుతున్నారు. ఈ ర్యాంపులకు బాటలు వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక ర్యాంపులను తెరిచి ఇసుక కొరత తీర్చాలని కోరుతున్నారు.

यूनियन बैंक / యూనియన్ బ్యాంక్ / భారత ప్రభుత్వరంగ సంస్థ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్ : ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా.
ఫోన్ నెం. 08812-230938 / 233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / కో-ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏదీ ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఆర్.ఆర్. పేట, ఏలూరు వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 29-11-2024న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేది & సమయం : 29-11-2024, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది : 28-11-2024

మార్కెట్ ఏరియా బ్రాంచి, తాడేపల్లిగూడెం (23571), ఫోన్ నెం. 9353623571, ఇ-మెయిల్ : ubin0823571@unionbankofindia.bank

1 ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ అడబాల వెంకటేశ్వరరావు, తండ్రి : చిన్న వీరయ్య, 2-103/ఎ, అడబాల వారి వీధి, వెంకటాద్రి అప్పారావుపురం గ్రామం, ఉంగుటూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534165. 2) శ్రీమతి అడబాల సత్య స్వరూప, భర్త : వెంకటేశ్వరరావు, 2-103/ఎ, అడబాల వారి వీధి, వెంకటాద్రి అప్పారావుపురం గ్రామం, ఉంగుటూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534165.
బకాయి మొత్తం : ది. 31-10-2024 నాటికి రూ. 5,09,378.30/- (అక్షరాలా ఐదు లక్షల తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఎనిమిది రూపాయల ముప్పై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు
ఆస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, వెంకటాద్రిఅప్పారావుపాలెం గ్రామం, అబదాల వారి వీధి, ఆర్.ఎస్.నెం. 50/1, హెచ్.నెం. 2-103/ఎ వద్ద 368 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి మరియు బిల్డింగ్. హద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : అడబాల కృష్ణమూర్తి మరియు ధర్మ సుబ్బారావు గార్ల స్థలము, తూర్పు : అడబాల సీతాయమ్మ మరియు ఇతరుల స్థలము, పడమర : అడబాల కృష్ణమూర్తి మరియు ఉంగరాల నాగభూషణం గారి స్థలము.
(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి ప్రతీకాత్మక (Symbolic) స్వాధీనంలో ఉన్నది)
రిజర్వు ధర : రూ. 10,71,000/- ధరావత్తు (10%) : రూ. 1,07,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 15,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 235711980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్కెట్ ఏరియా బ్రాంచి, తాడేపల్లిగూడెం, IFSC Code - UBIN0823571

మార్కెట్ ఏరియా బ్రాంచి, తాడేపల్లిగూడెం (23571), ఫోన్ నెం. 9353623571, ఇ-మెయిల్ : ubin0823571@unionbankofindia.bank

2 ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మీడపాటి శ్రీనివాసరెడ్డి, డి.నెం. 10-21-12, కోదండరామ వీధి, ముదునూరుపాడు, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్, పిన్-534101. 2) మీడపాటి రమ్య, భర్త : మీడపాటి శ్రీనివాసరెడ్డి, డి.నెం. 10-21-12, కోదండరామ వీధి, ముదునురుపాడు, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్, పిన్-534101.
బకాయి మొత్తం : ది. 28-09-2022 నాటికి రూ. 17,58,383/- (అక్షరాలా పదిహేడు లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు & ఖర్చులు
ఆస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్.ఆర్.ఓ., తాడేపల్లిగూడెం మండలం మరియు మున్సిపాలిటీ, కడకట్ల రెవిన్యూ గ్రామం నందు గల ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ ఫ్లాట్. శ్రీ మేడపాటి శ్రీనివారెడ్డి గారి పేరిట ఆర్.ఎస్.నెం. 137/2, 3 వద్ద గల ఆస్తిని ఫ్లాట్స్‌గా విభజించగా దానికి చెందిన లేఅవుట్ ప్లాన్ పర్మిట్ నెం. 1080/0079/బి/టిపిజి/ఎపి హెచ్‌బిఎస్‌టి/2016, తేది : 15-05-2019. షెడ్యూల్ ఎ : (ఫ్లాట్‌లో ఉన్న మొత్తం అపార్ట్‌మెంట్ సరిహద్దులు) ఐటమ్ నెం. 1 : పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, తాడేపల్లిగూడెం, కడకట్ల రెవిన్యూ గ్రామం, సమీప డి.నెం. 1-48-10, ఎ.పి. హెచ్.బి. కాలనీ రోడ్డు, వార్డు నెం. 33, ఆర్.ఎస్.నెం. 137/3 వద్ద 180 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు : తూర్పు : ఐటమ్‌నెం.2 వారు ఈ సైట్‌కి ప్రాతినిధ్యం వహించారు - 90 అ॥, పడమర : మేగుంట రాజ రాజేశ్వరి గారి స్థలము - 90 అ॥, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు - 18 అ॥, దక్షిణం : గుడివాడ వీరభద్రరావు గారి స్థలము - 18 అ॥. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.
ఐటమ్ నెం. 2 : పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, తాడేపల్లిగూడెం, కడకట్ల రెవిన్యూ గ్రామం, సమీప డి.నెం. 1-48-10, ఎ.పి. హెచ్.బి. కాలనీ రోడ్డు, వార్డు నెం. 33, ఆర్.ఎస్.నెం. 137/3 వద్ద 522.73 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు : తూర్పు : ఇందుకూరి వెంకటరమణ గారి స్థలము - 21.33 అ॥, పడమర : ఐటమ్ నెం. 1 వారు ఈ సైట్‌కి ప్రాతినిధ్యం వహించారు - 21.33 అ॥, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు - 20.47 అ॥, దక్షిణం : చట్టపరమైన వారసులు అయిన కోట్ల వెంకట రామయ్య మరియు ఇతరుల స్థలము - 20.47 అ॥. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.
షెడ్యూల్ బి : పై షెడ్యూల్ ఆస్తి నందు పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, తాడేపల్లిగూడెం, వార్డు నెం. 33, కడకట్ల ఏరియా, ఎ.పి. హెచ్.బి. కాలనీ రోడ్డు, సమీప డి.నెం. 1-48-10 వద్ద పైన తెలిపిన షెడ్యూల్ ఆస్తి నందు నిర్మించిన 'వైష్ణవి ఎలైట్' అపార్ట్‌మెంట్ నందు 1001 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు ప్లింత్ ఏరియా తో కలిపి 4వ అంతస్తులో (తూర్పు ముఖంతో గల ఫ్లాట్) ఫ్లాట్ నెం. 403కి చెందిన డబుల్ బెడ్ రూమ్స్ ఫ్లాట్. హద్దులు : తూర్పు : లిఫ్ట్, కామన్ కారిడార్, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : శూన్యాకాశము, దక్షిణం : ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. 404కి మధ్య గల జాయింట్ గోడ. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. పైన తెలిపిన హద్దులు 702.73 చ॥గ॥లు అందలి అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 36.9 చ॥గ॥లు. (గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి ప్రతీకాత్మక (Symbolic) స్వాధీనంలో ఉన్నది)
రిజర్వు ధర : రూ. 15,38,000/- ధరావత్తు (10%) : రూ. 1,53,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 235711980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్కెట్ ఏరియా బ్రాంచి, తాడేపల్లిగూడెం, IFSC Code - UBIN0823571

తాడేపల్లిగూడెం బ్రాంచి, (46470), ఫోన్ నెం. 9137546470, ఇ-మెయిల్ : ubin0546470@unionbankofindia.bank

3 ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1 (ఎ) శ్రీ వేములమంద వెంకట కృష్ణంరాజు, తండ్రి : వేములమంద వెంకటరాజు, ఫ్లాట్ నెం. 404, సూర్యచంద్ర టవర్స్, డి.నెం. 7-40-1, 7వ బ్లాక్, సత్యవతి నగర్, తాడేపల్లిగూడెం - 534101. 1 (బి) శ్రీ వేములమంద వెంకట కృష్ణంరాజు, తండ్రి : వేములమంద వెంకటరాజు, వెలమ వారి వీధి, డి.నెం. 382, వీధి నెం. 100, బొబ్బిలి, విజయనగరం - 535558. 2 (ఎ) శ్రీ వేములమంద వెంకటరాజు, తండ్రి : వేములమంద నారాయణరాజు, ఫ్లాట్ నెం. 304, సూర్యచంద్ర టవర్స్, డి.నెం. 7-40-1, 7వ బ్లాక్, సత్యవతి నగర్, తాడేపల్లిగూడెం - 534101. 2 (బి) శ్రీ వేములమంద వెంకటరాజు, తండ్రి : వేములమంద నారాయణరాజు, వెలమ వారి వీధి, డి.నెం. 382, వీధి నెం. 100, బొబ్బిలి, విజయనగరం - 535558.
బకాయి మొత్తం : ది. 31-10-2024 నాటికి రూ. 27,05,487.64/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల ఐదు వేల నాలుగు వందల ఎనభై ఏడు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు
ఆస్తి వివరములు : శ్రీ వేములమంద వెంకట కృష్ణంరాజు, తండ్రి : వేములమంద వెంకటరాజు గారి పేరిట తాడేపల్లిగూడెం, సత్యవతి నగర్, వార్డు నెం. 11, గవర్నమెంట్ హాస్పిటల్‌కి కనెక్ట్ అయ్యేరోడ్డు, చీట్ల ఏరియా, డోర్ నెం. 7-40-1, 7వ బ్లాక్, ఆర్.ఎస్.నెం. 334/2బి వద్ద మొత్తం 844 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన 'సూర్యచంద్ర టవర్స్' నందు అవిభక్త వాటా 41 చ॥గ॥లతో పాటు రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 404. ఆస్తికి హద్దులు : తూర్పు : నల్లమోలు ఉదయకృష్ణ & తోట సుజాత గార్ల స్థలము, దక్షిణం : కోడి గంగారావు గారి భూమి, పడమర : 33 అ॥ రోడ్డు, ఉత్తరం : 40 అ॥ రోడ్డు. ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు : శూన్యాకాశము, దక్షిణం : శూన్యాకాశము, పడమర : కామన్ కారిడార్ & శూన్యాకాశము, ఉత్తరం : కామన్ కారిడార్, లిఫ్ట్, శూన్యాకాశము. (గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి ప్రతీకాత్మక (Symbolic) స్వాధీనంలో ఉన్నది)
రిజర్వు ధర : రూ. 16,81,000/- ధరావత్తు (10%) : రూ. 1,68,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 464701980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచి, IFSC Code - UBIN0546470

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://ebkray.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID లలో సంప్రదించవచ్చు.

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంట్రెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) / రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 07-11-2024
ప్రదేశం : ఏలూరు
అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా